నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
బుధవారం 24, ఏప్రిల్ 2024
పేజీలు: 04



# గత ప్రభుత్వం ప్రజలందరిని మోసం చేసింది

- మరోసారి మల్కాజ్‌గిరి పార్లమెంటులో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం
- పట్నం సునీత మహేందర్ రెడ్డి
- భూలక్ష్మమ్మ ఆలయంలో పౌర్ణమి సందర్భంగా నరసింహన్ ఆధ్వర్యంలో అన్నదానం

ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్:

**కంటోన్మెంట్ నియోజకవర్గం** అభివృద్ధి జరగాలంటే, కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని, ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించాలని, ఎంపీ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి ప్రజలను కోరారు. కంటోన్మెంట్ నియోజకవర్గంలోని 8వ వార్డు బొల్లారంలో భూలక్ష్మమ్మ ఆలయంలో పౌర్ణమి సందర్భంగా కాంగ్రెస్ నేత నరసింహన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సునీత మహేందర్ రెడ్డి భూలక్ష్మి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం, మీడియా సమావేశంలో మాట్లాడుతూ... గత బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని ఘాటైన వాక్యాలు చేశారు. గతంలో మల్కాజ్గిరి పార్లమెంటు సభ్యుడిగా రేవంత్ రెడ్డి మిగతా 2లో..

# వస్తున్నాం.. లింగమయ్యా..

## నల్లమలలో హరహర మహాదేవ శంభోశంకర నినాదం..

- కన్నుల పండుగగా కొనసాగుతున్న సలేశ్వరం ఉత్సవాలు..



- జాతరకు పోటెత్తిన భక్తజనం
- ప్లాస్టిక్ వ్యర్థాలను అడవిలో వేయరాదు
- జాతరకు వచ్చిన భక్తులకు సలహాలు అటవీ శాఖ అధికారుల సూచనలు
- రెండోరోజు కొనసాగుతున్న లింగమయ్య స్వామి ఉత్సవాలు
- కాలినడకన పరమా శివుని చెంతకు చేరుతున్న భక్తజనం
- అక్కడక్కడ అడవిలో ట్రాఫిక్‌జామ్..
- భారీ పోలీసు బందోబస్తు..

ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్‌న్యూస్)-చారగొండ వెంకటేష్ ఏప్రిల్ 23:

నల్లమల్లలో హర హర మహాదేవశంభో శంకర అనే నినాదంతో సలేశ్వరం జాతరకు భక్తులు తండోపతండాలుగా తరలి వెళ్తన్నారు. నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం లింగాల మండల రాంపూర్ చెంచుపెంట సమీపంలో వెలసిన సలేశ్వరం లింగమయ్య స్వామి ఉత్సవాలు ఈనెల 22 నుండి 24 వరకు వేలాది భక్తులతో కన్నుల పండుగగా జరుగుతున్నాయి. ఈ ఉత్సవాలకు నేటికీ పూజారులుగా చెంచులే ఉండడం గమనార్హం. ప్రతి ఏటా శుద్ధ పౌర్ణమి రోజు మూడు రోజులపాటు ఉత్సవాలు కొనసాగుతాయి. నల్లమల్ల అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ లోని దట్టమైన మిగతా 2లో..





## కంటోన్మెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి నివేదిత

# నామినేషన్ దాఖలు

- నివేదితను భారీ మెజార్టీతో గెలిపించండి: తలసాని శ్రీనివాస్ యాదవ్
- తండ్రి సాయన్నలా ప్రజలందరికీ సేవ చేస్తా
- నన్ను ఆశీర్వదించండి: నివేదిత

2 లో..





## కంటోన్మెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి నివేదిత
# నామినేషన్ దాఖలు

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్:**
కంటోన్మెంట్ నియోజకవర్గ నుంచి నివేదితను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని, మాజీ మంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ఓటర్లకు పిలుపునిచ్చారు. బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నివేదిత గృహలక్ష్మి కాలనీలోని తన క్యాంప్ కార్యాలయం నుంచి నామినేషన్ దాఖలు చేసేం దుకు కంటోన్మెంట్ బోర్డు కార్యాలయంకు బయలుదేరి వెళ్ళింది. ఎన్నికల రిటర్నింగ్ అధికారి కంటోన్మెంట్ బోర్డు సీఈవో మధుకర్ నాయక్ కు ఆమె నామినేషన్ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి శ్రీనివాస్ యాదవ్ ముఖ్యఅతిథిగా విచ్చేసి విలేకరులతో మాట్లాడా రు. దివంగత నేత ఎమ్మెల్యే సాయన్న కంటోన్మెంట్లో చేసి న సేవలు ప్రజలు మర్చిపోలేదని, సాయన్న ను గెలి పించిన విధంగానే నివేదితను కూడా ప్రజలు ఓట్లు వేసి గెలిపించి ఆశీర్వదించాలని కోరారు. అనంతరం విలేకరు లతో నివేదిత మాట్లాడుతూ... ఎన్నికల ప్రచారంలో ప్రజ ల నుంచి విశేషమైన స్పందన లభిస్తుందని తాను తప్ప కుండా గెలుస్తానని ధీమా వ్యక్తం చేశారు. తన తండ్రిని ఆశీర్వదించినట్లుగానే నన్ను ఆశీర్వదించాలని, కారు గుర్తుకు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల ఇన్చార్జి శ్రీధర్ రెడ్డి, కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జక్కుల మహేష్ రెడ్డి, బోర్డు మాజీ సభ్యులు పాండు యాదవ్, అనిత, నలిని, లోకనాథం, శ్యాం కుమార్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ టి.ఎన్ శ్రీనివాస్, కార్యకర్తలు, నాయకులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## గెస్ట్ హౌస్, సమీకృత మార్కెట్‌ను
# వినియోగంలోకి తేవాలి

- **అఖిలపక్ష ఐక్య వేదిక జిల్లా అధ్యక్షులు సతీష్ యాదవ్**

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**
స్వర్గీయ మాజీ ఎమ్మెల్యే జయరాములు స్మారకార్థం వనపర్తి జిల్లా కేంద్రంలో ఏర్పాటుచేసిన పంచాయతీ రాజ్ అతిథి గృహంతో పాటు నూతనంగా నిర్మించిన సమీకృత మార్కెట్, టౌన్ హాల్ లను వినియోగం లోకి తీసుకు రావాలని అఖిలపక్ష ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు సతీష్ యాదవ్ డిమాండ్ చేశారు. మంగళవారం పాత మార్కెట్ యార్డ్ లోని నూతనంగా నిర్మించి వదిలేసిన టౌన్ హాల్, సమీకృత మార్కెట్ భవనాల గేట్ ముందు నిల్చుని ఆందోళన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ హయాంలో కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన కట్టడాలను ప్రస్తుత పాలకులు వియోగంలోకి లేకుంటే అవి నిరుపయోగంగా మారే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇకనైనా జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జి. చిన్నారెడ్డిలు చొరవ చూపి ఎన్నికల అనంతరం వాటిని వినియోగంలోకి తేవాలని లేదంటే రాజీవ్ చౌరస్తాలో నిరవధిక నిరాహార దీక్ష చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు గోపాలకృష్ణ టిడిపి నాయకులు, కొత్త గొల్ల శంకర్, ఎస్సీ,ఎస్టీ మానిటరింగ్ సభ్యు లు గంధం నాగరాజు, ఎడవెల్లి భాస్కర్, శివకుమార్, రాములు, గంజి హమాలీలు తదితరులు పాల్గొన్నారు.

# వస్తున్నాం.. లింగమయ్యా..







(మొదటిపేజీ తరువాయి..)
అడవిలో ఈ సలేశ్వరం జాతర ప్రతి ఏటా నిర్వ హిస్తారు. ఉత్సవాలకు సంబంధిత జిల్లా అధికారులు ప్రత్యేక నిఘా ఏర్పాట్లు చేసి ఎక్కడ ఎలాంటి సంఘ టనలు చోటు చేసుకోకుండా భారీ పోలీసు బంధువు బస్సు ఏర్పాటు చేయడం జరిగింది. సలేశ్వరం జాత రకు తెలంగాణ రాష్ట్ర నలుమూలల నుండి కాకుండా ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు భక్తులు వస్తుంటారని ఆలయ కమిటీ నిర్వాహకులు నిమ్మల గురువయ్య తెలిపారు.

**ప్రత్యేకంగా ఆర్టీసీ బస్సులు..**

నల్లమల్లలో వెలసిన సలేశ్వరం లింగమయ్య స్వామి ఉత్సవాలను దర్శించుకున్నందుకు అచ్చంపేట, నల్గొండ, నాగర్ కర్నూల్, కొల్లాపూర్, కల్వకుర్తి, నారాయణపేట, తాండూర్, హైదరాబాద్, రంగారెడ్డి తాలుక, జిల్లాల నుండి ఆర్టీసీ బస్సులను ప్రత్యేకంగా వేయడం జరిగింది.

**సలేశ్వరం జాతరకు ఎలా వెళ్లాలంటే..**

హైదరాబాద్ నుండి మన్ననూర్ గ్రామానికి 133 కిలోమీటర్లు ఉంటుంది. అక్కడినుండి పరహబాద్ పులి బొమ్మ చౌరస్తా వరకు మరో 18 కిలోమీటర్లు ఉంటుంది. అక్కడి నుండి నేరుగా రాంపూర్ పెంట వరకు అడవి మార్గం వెంట ఏకంగా ఉత్సవాల సందర్భంగా ఆర్టీసీ బస్సులు వెళ్తాయి. రాంపూర్ చెంచుపేట నుండి సలేశ్వరం లింగమయ్య స్వామి చెంతకు చేరుకోవాలంటే దాదాపు 5 కిలోమీటర్లు కాలినడకన వెళ్ళవలసి ఉంది. మహబూబ్నగర్ జిల్లా నుండి నాగర్ కర్నూల్, అచ్చంపేట, మన్ననూరు గ్రామం మీదుగా పరాహాబాద్ చౌరస్తాకు చేరుకుంటారు. అక్కడి నుండి దాదాపు 30 కిలోమీటర్ల దూరం ప్రైవేటు ఆర్టీసీ బస్సులు రాంపూర్ చెంచుకుంటకు చేరుకుంటారు.

**వస్తున్నాం....పోతున్నాం లింగమయ్య..**

జాతరకు వచ్చిన భక్తులు ఎత్తైన కొండ ప్రదేశంను దిగుకుంటూ.. వస్తున్నాం లింగమయ్య స్వామి అంటూ కాలినడకన దాదాపు 1000 అడుగుల లోతు లో ఉన్న శివయ్య దగ్గరికి భక్తులు చేరుకుంటారు. ముందుగా మోకాళ్ళ కురువ ఎత్తైన కొండలు దిగుతూ కేరింతలతో యువకులు, భక్తులు, వృద్ధులు, మహిళలు సహోసోపేతంగా కాలినడకన బయలుదేరుతారు. ఐదు కిలోమీటర్ల కొండ దిగి లింగమయ్య స్వామి చెంతకు చేరుకున్న అనంతరం జాలువారే జలపాతాన్ని చూసి ఒక్కసారిగా భక్తులు కేరింతలు కొడుతూ ఇరుకైన సర్పల వెంట స్వామి వారి దర్శనానికి ముందుకు సాగుతారు. 1000 అడుగుల ఎత్తైన కొండపై నుండి జాలువారు జలపాతం దగ్గర భక్తులు స్థానాలు ఆచరించి తధానంతరం లింగమయ్యను దర్శించుకుంటారు. అక్కడి నుండి మళ్లీ వెళ్ళొస్తాం లింగమయ్య స్వామి.. అంటూ భక్తులు కాలినడక ద్వారా బయలుదేరుతారు. ఈ యాత్ర మరో అమరనాథ్ యాత్రగా భక్తులు అంటుంటారు.

**రెండో రోజు కొనసాగుతున్న సలేశ్వరం లింగమయ్య స్వామి ఉత్సవాలు..**

ఈనెల 22 తేదీ నుండి 24వ తేదీ వరకు సలేశ్వరం లింగమయ్య స్వామి ఉత్సవాలు ఉండడంతో భక్తుల రద్దీ మరింత పెరిగింది. గతంలో ఈ ఉత్సవాలు వారం రోజులపాటు కొనసాగేది. అటవీశాఖ నిబంధనల ప్రకారం సలేశ్వరం జాతరను మూడు రోజులకు కుదించడం పట్ల భక్తులు తాకిడి మరింత పెరిగింది. ఎక్కడ ఎలాంటి ఆలోచనయ సంఘటనలు జరగకుండా నాగర్ కర్నూల్ ఎస్పీ భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది. మంగళవారం భక్తుల తాకిడి మరింత పెరగడంతో అటవీ మార్గమెంట అక్కడ ట్రాఫిక్ అంతరాయం తలెత్తింది. ట్రాఫిక్ ను అదుపు చేస్తూ ముందుకు పంపించడానికి పోలీసులకు ఒక సవాల్ గా మిగిలింది.

**ప్లాస్టిక్ వ్యర్థాలను అడవి మార్గం వెంట వేయరాదు..**

సలేశ్వరం జాతరకు వచ్చిన భక్తులు ప్లాస్టిక్ వ్యర్థ పదార్థాలను అడిగి మార్గంలో వేయరాదని ముందస్తుగానే మన్ననూరు గ్రామం, అదేవిధంగా పరాహాబాద్ చౌరస్తా దగ్గర అడవి మార్గంలో వెళుతున్న భక్తులకు సలహాలు సూచనలు ఇవ్వడం జరుగుతుంది. మంగళవారం గడ్డ పదార్థాలను అటవీ సిబ్బంది సేకరించి దాదాపు మూడు ట్రాక్టర్ల వ్యర్థ పదార్థాలను మన్ననూర్ గ్రామం తీసుకొచ్చి ఒక చోట ఇవ్వడం జరిగింది. బుధవారం నాటికి అటవీశాఖ నిబంధనల ప్రకారం సలేశ్వరం జాతర ముగియడం పట్ల భక్తులు మరింత పెరిగే అవకాశం ఉందని ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు. ఈ ఉత్సవాలు మరో రెండు రోజులపాటు పొడిగించినట్లయితే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తవని వారు నేటి ఫోకస్ న్యూస్ తో తెలిపారు.

**వాహనాల దగ్గర అటవీశాఖ అధికారులు టోల్ రూపంలో వసూళ్ల పర్వం..**

ప్రతి ఏటా సలేశ్వరం ఉత్సవాలు ఉండడం పట్ల అటవీశాఖ అధికారులు వచ్చే వాహనాల దగ్గర అధిక రుసుములతో భక్తుల జేబులను గుళ్ళ చేస్తున్నారని క్షేత్రస్థాయిలో పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఒక్కొక్క వాహనం దగ్గర ఎక్కువ రుసుం పెట్టడం పట్ల వాహనదారులకు తలనొప్పిగా మారిందని కొంతమంది ఆ విధంగా వ్యక్తం చేస్తున్నారు. శివయ్యను దర్శించుకోవడానికి వెళ్తే వాహనాల రుసుము పేరుతో అటవీశాఖ ఉన్నతాధికారులు దోపిడి చేసి ఇబ్బందులకు గురి చేస్తున్నాను పలువురు వాహనదారులు వాపోయారు.

# గత ప్రభుత్వం ప్రజలందరినీ మోసం చేసింది

(మొదటిపేజీ తరువాయి..)
ఖఉన్నారని, ఇక్కడి సమస్యలు పూర్తిగా సీఎం రేవంత్ రెడ్డికి తెలుసు కాబట్టి, పార్లమెంట్లోని ఏడు నియోజకవర్గాలను అభివృద్ధి చేసే దిశగా కృషి చేస్తామని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ మాజీ చైర్మన్ కొత్త సంజీవ రెడ్డి, మైనారిటీ టిపిసిసి సభ్యులు అయూబ్ ఖాన్, అరవింద్, జీ.వి బాలరాజు, రాజేష్ యాదవ్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.










# నామినేషన్ దాఖలు చేసిన కంచర్ల కృష్ణారెడ్డి

**మిర్యాలగూడ (నేటి ఫోకస్ న్యూస్)-ఏప్రిల్ 23:** నల్లగొండ పార్లమెంట్ బి.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి కలెక్టర్ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు. మాజీ మంత్రివర్యులు మరియు సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, శాసనమండలిసభ్యులు మంకెన కోటిరెడ్డి, నల్గొండ నియోజకవర్గ పార్లమెంట్ సమన్వయకర్త మరియు మాజీ శాసనసభ్యులు తిప్పన విజయసింహారెడ్డి, నల్లగొండ జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర నాయక్, నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి, మిర్యాలగూడ మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు, కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ తో కలిసి కంచర్ల కృష్ణారెడ్డి తన నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి అందజేశారు. ముందుగా పట్టణంలోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో నామినేషన్ పత్రాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం పట్టణంలోని లక్ష్మీ గార్డెన్స్ నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు బి.ఆర్.ఎస్ పార్టీ అభిమానులు, కార్యకర్తలతో భారీ బైక్ ర్యాలీగా వెళ్లి నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి అందజేశారు. ఆయన వెంట స్థానిక ప్రజాప్రతినిధులు, బి.ఆర్.ఎస్ నాయకులు పాల్గొన్నారు.



## హనుమాన్ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**నేటి ఫోకస్ న్యూస్, ఉప్పల్:** ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని పలు డివిజన్ల లో చర్లపల్లి ,మల్లాపూర్ ,హౌసింగ్ బోర్డ్ ,డివిషన్లలో హనుమాన్ జయంతి సందర్భముగా ఎమ్మెల్యే ఆంజనేయ స్వామి ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్న దాన కార్యక్రమం లో పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమం లో కార్పొరేటర్లు పన్నాల దేవేందర్ రెడ్డి,ప్రభుదాస్ , మాజీ కార్పొరేటర్లు కొత్త రామారావు శ్రీనివాస్ రెడ్డి, మహేష్ గౌడ్, జంపాల్ రెడ్డి పాల్గొన్నారు.

## కోదండ రామస్వామి జాతరలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేసిన దంతోజు తెలంగాణ శ్రీనివాసచారి

**నేటి ఫోకస్ న్యూస్, రంగారెడ్డి:** శ్రీ కోదండ రామస్వామి వారి జాతరలో దాంతోజ్ శారదమ్మ జ్ఞాపకార్ధంగా చలివేంద్రం ఏర్పాటు చేసిన దాంతోజ్ తెలంగాణ శ్రీనివాస్ చారి ఈ సందర్భంగా శ్రీనివాస్ చారి మాట్లాడుతూ ఎండ తీవ్రత ఎక్కువ ఉండటం వలన జాతర వచ్చే భక్తుల కోసం మా అమ్మ దంతోజు శారదమ్మ జ్ఞాపకార్థం చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి వచ్చే భక్తుల దాహాన్ని తీర్చే విధంగా చలివేంద్రాన్ని ఏర్పాటు చేశానని ఆయన తెలిపారు దాతలు అందరూ ముందుకు వచ్చి మీరు కూడా మీకు తోచినట్టుగా సామాజిక సేవ దృక్పథంతో ఎన్నో సేవలు చేయాలని కోరారు.




# బిజెపి ఎమ్మెల్యే వంశ తిలక్ నామినేషన్ దాఖలు

- హనుమాన్ జయంతి సందర్భంగా వివిధ ఆలయాలు ప్రత్యేక పూజలు చేసిన వంశ తిలక్
- ఈనెల 25న అందరి సమక్షంలో మిగతా 3సెట్ల నామినేషన్ దాఖలు



**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్:** సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గంలోని హనుమాన్ జయంతి పురస్కరించుకొని, వివిధ హనుమాన్ దేవాలయాలలో ప్రత్యేక పూజలు చేసిన, కంటోన్మెంట్ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి వంశ తిలక్. అనంతరం, కంటోన్మెంట్ బిజెపి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ టి.ఎన్ వంశ తిలక్ తన మొదటి సెట్ నామినేషన్ సెట్ ను ఎన్నికల అధికారి మధుకర్ నాయక్ కు తన నామినేషన్ దాఖలను సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి వంశ తిలక్ మాట్లాడుతూ... మిగతా సెట్లను ఈనెల 25న బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు సమక్షంలో మిగతా నామినేషన్ దాఖలు చేస్తామని వంశ తిలక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కార్యకర్తలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ఘనంగా హనుమాన్ జయంతి

### – బోయిన్‌పల్లిలో వైభవంగా హనుమాన్ జయంతి వేడుకలు

**ఫోకస్ న్యూస్, కంటోన్మెంట్:** ప్రతి సంవత్సరం హనుమాన్ జయంతిని ఘనంగా జరుపుకుంటామని, బోయిన్‌పల్లి సోషల్ వర్కర్ రామారావు తెలిపారు. కంటోన్మెంట్ నియోజకవర్గం న్యూ బోయిన్ పల్లి చిన్న తోకట సంజీవ నగర్ కాలనీలో జై మహావీర్ భజరంగ్ వ్యాయాయంశాలలో హనుమాన్ జయంతిని పురస్కరించుకొని, ప్రతి సంవత్సరం అన్న ప్రసాద కార్యక్రమలను ఘనంగా జరుపుకుంటామని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సోషల్ వర్కర్ రామారావు, లడ్డు, రాహుల్, మహేందర్, భాస్కర్, నర్సింగరావు, విక్కీ, రమేష్, సాయిరాం, భరత్, చేతన్, జై కృష్ణ, కార్తీక్, బాబు, శరత్, వినోద్, పవన్, రాహుల్, మురళి, దయా, మహేందర్, నరేష్ పాల్గొన్నారు.



## సునీత మహేందర్‌రెడ్డి గెలుపునకు ఇంటింటి ప్రచారం

**నేటి ఫోకస్ న్యూస్, నాచారం:** ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మందుమూల పరమేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు పార్లమెంట్ ఎన్నికల ఇన్చార్జి రఘుపతి రెడ్డి, నాచారం 6వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బండారం శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి గెలుపు కోసం ఇంటింటి ప్రచారంలో భాగంగా రాఘవేంద్ర నగర్ అన్నపూర్ణ కాలనీ జాన్సన్ గ్రామర్ స్కూల్ కాలనీలలో ఉదయం ప్రచారం చేయడం జరిగింది ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాచారం 6వ డివిజన్ అధ్యక్షుడు బండారం శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ నాచారం డివిజన్ లో పట్నం సునీత మహేందర్ రెడ్డి కి మద్దతుగా నాచారం ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని చేతి గుర్తుపై ఓటు వేసి సునీత మహేందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపిస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన గ్యారంటీ పథకాలు అందరికీ అందుతున్నాయని, బిఆర్ఎస్ బిజెపి కల్లబొల్లి మాటలు చెప్పి నా మల్కాజ్గిరి ప్రజలు నమ్మరని మల్కాజ్గిరి పార్లమెంట్‌లో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని తెలిపారు అనంతరం ఓటర్లం దరినీ ఓట్లు అభ్యర్థించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.



# సీఎంని విమర్శించే స్థాయి నీది కాదు

- బోర్డుకు రావలసిన నిధులపై దృష్టి పెట్టుకో
- త్వరలోనే ప్రజలే బిజెపికి బుద్ధి చెబుతారు



**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్:**

కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ సభ్యుడు రామకృష్ణ తన స్థాయికి మించి మాటలు మాట్లాడడం సరికాదని, రేవంత్ రెడ్డి పై అనుచిత వాక్యాలు చేస్తే మూల్యం చెల్లించుకోక తప్పదని, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఆర్టీసీ మాజీ చైర్మన్ సంజీవరెడ్డి, మైనార్టీ సెల్ విభాగం నాయకుడు అయిబ్ ఖాన్, 5వ వార్డు కాంగ్రెస్ పార్టీ నాయకుడు గజ్వేల్ భరత్ రామకృష్ణ పై ఒక రేంజ్ లో విరుచుకుపడ్డారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ... కంటోన్మెంటు నియోజకవర్గం జిహెచ్ఎంసిలో విలీనం చేయాలని నియోజకవర్గ ప్రజలందరూ కలిసి కోర్టులో కేసు వేస్తే, మర్జీ కాకుండా అడ్డుకున్న నీవు, బోర్డుకు రావలసిన ఎనిమిది వందల కోట్ల రూపాయలను తీసుకురాని నువ్వు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురించి మాట్లాడడం చాలా విడ్డూరంగా ఉందని అన్నారు. కంటోన్మెంట్ బోర్డు మేంబర్ గా ఉంటూ బోర్డుకు రావాల్సిన బకాయిలు వసూలు చేయడం మర్చిపోయి, అభివృద్ధి పనులు చేయకుండా, సోయి లేని మాటలు మాట్లాడుతూ, రేవంత్ రెడ్డి పై విమర్శలు చేస్తూ పబ్లిసిటీ చేసుకోవడం బంద్ చేసుకోవాలని వారు హెచ్చరించారు. కంటోన్మెంట్ లో నామినేటెడ్ బోర్డు సభ్యుడుగా ఉంటూ, అధికారుల మీద ప్రెషర్ తెచ్చి బిజెపి నాయకులు నీటి సరఫరా జరగకుండా చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వాన్ని బద్నామ్ చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## పుస్తక పఠనాన్ని పెంపొందించుకోవాలి

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**

పుస్తకాలు జ్ఞానానికి ప్రతీకలని అందుకే ప్రతి ఒక్కరు పుస్తక పఠనాన్ని పెంపొందించుకోవాలని సాహితీ కళా వేదిక జిల్లా అధ్యక్షుడు పలుస శంకర్ గౌడ్ అన్నారు. ప్రపంచ పుస్తక దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం స్థానిక రేడియంట్ హై స్కూల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ అక్షరం మానవాళికి ఆలోచించడం నేర్పుగా,పుస్తకం ప్రపంచం గతిని మార్చేలా చేసిందని అన్నారు. అనుభవం,జ్ఞానం ఓ తరం నుండి మరో తరానికి అందించే ఏకైక సాధనం పుస్తకమేనని శంకర్ గౌడ్ అభిప్రాయ పడ్డారు. వనపర్తి ప్రజలు ప్రభువులు కవులను రచయితలను ప్రోత్సహించి వారి రచనలను పుస్తక రూపంలో ఇక్కడి "బ్రహ్మ విద్యా విలాస ముద్రాక్షరశాల"లో అచ్చువేయించిన ఘనతను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సాహితీ కళా వేదిక ప్రతినిధులు సూర చంద్ర శేఖర్ ,జనజ్వాల, బైరోజు చంద్ర శేఖర్,బండారు శ్రీనివాస్ గ్రంధాలయ నిర్వాహకుడు శ్రీనివాస్, చెన్నయ్య, డి.రాములు, బి.శ్యాం సుందర్, రాజు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఓట్లు అడిగే అర్హత కాంగ్రెస్‌కు లేదు

- జాబ్ క్యాలెండర్, నిరుద్యోగ భృతి ప్రకటించి ఓట్లడగాలి
- బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రామన్న గారి వెంకటేశ్వరరెడ్డి

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**

పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓట్లు అడిగే అర్హత లేదని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రామన్న గారి వెంకటేశ్వరరెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం పెద్దగూడెం గ్రామంలో మండల కోశాధికారి కె. రాజేష్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ ఎంపీ అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్ కు ఓట్లు వేసి ప్రధానమంత్రి నరేంద్ర మోడీని మరోసారి ప్రధాని పీఠం ఎక్కించాలని కోరారు. ఎన్నికల ముందు జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని, నిరుద్యోగ భృతి ఇస్తామని హామీ ఇచ్చి దొంగ హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీకి ఓట్లు అడిగే హక్కు లేదని విమర్శించారు. మా రాష్ట్రం మాకు వస్తే మా ఉద్యోగాలు మాకు వస్తాయనే నినాదంతో పోరాడి సాధించుకున్న తెలంగాణలో 10 ఏళ్లు కేసిఆర్ నిరుద్యోగులను మోసం చేశాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే టీఎస్పీఎస్సీ ద్వారా పారదర్శకంగా నోటిఫికేషన్ విడుదల చేసి పరీక్షలు నిర్వహిస్తామని ప్రగల్భాలు



పలికిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఐదు నెలలు గడుస్తున్నా జాబ్ క్యాలెండర్ విడుదల చేయలేదని వివరించారు. కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు మాజీ సర్పంచ్ ఎద్దుల దేవేందర్ మండల ప్రధాన కార్యదర్శి పోతు శ్రీనివాసులు యువమోర్చా మండల అధ్యక్షులు వెంకటేష్ నాయక్ బూత్ కమిటీ అధ్యక్షులు పెంటయ్య శ్రీహరి రాములు తదితరులు పాల్గొన్నారు.

## పోటీతత్వం ఉన్నప్పుడే ప్రతిభ బయటకు వస్తుంది

**పెద్దమందడి నేటి ఫోకస్ న్యూస్:**

విద్యార్థులలో పోటీ తత్వం ఉన్నప్పుడే ప్రతిభ బయటకు వస్తుందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు పలుస శంకర్ గౌడ్ అన్నారు. మంగళవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మణిగిల్లలో విద్యార్థులకు ప్రోగ్రెస్ కార్డులు అందజేశారు. ఈ సందర్భంగా తరగతి వారీగా మొదటి, ద్వితీయ స్థానాలలో నిలిచినటువంటి విద్యార్థులకు ప్రత్యేక అభినందనలు తెలుపుతూ బహుమతులు అందజేశారు. విద్యార్థులలో శశివర్ధిని, రాము,కావ్య, కీర్తన ప్రథమ బహుమతులు పొందారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం వెంకటేశ్వర్లు గౌడ్, నాగేశ్వరమ్మ, విష్ణువర్ధన్, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.



## మల్లు రవి నామినేషన్‌కు హాజరైన చిన్నారెడ్డి

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**

నాగర్ కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి నామినేషన్ దాఖలు కార్యక్రమానికి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జి. చిన్నారెడ్డి హాజరై సంఘీభావం ప్రకటించారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా వనపర్తి నియోజకవర్గంలో జరిగిన కార్నర్ మీటింగ్ లు, మండలాల్లో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనాలకు ఆయనను పిలవకుండానే కార్యక్రమాలు చేపట్టారు. ఈ నేపథ్యంలో ఎన్నికలు దగ్గర పడుతున్న కొద్ది చిన్నారెడ్డికి పిలుపు రాకపోవడంతో ఆయన క్యాడర్ ఒకింత అసహనానికి గురయ్యారు. అభ్యర్థి తనకోసం పనిచేయాలని కోరినా కోరకపోయినా పార్టీ కోసం పార్టీ లైన్ దాటని వ్యక్తిగా చిన్నారెడ్డి కి గుర్తింపు ఉంది. కానీ తమ అధినేత సహకారం తీసుకోని వారికి ఎలా పని చేయాలనే సందిగ్ధంలో కిందిస్థాయి నాయకులు కార్యకర్తలు ఉన్నారు. వీటన్నిటిని పక్కన పెట్టిన చిన్నారెడ్డి మంగళవారం నామినేషన్ దాఖలు కార్యక్రమానికి హాజరై అభ్యర్థి మల్లు రవి, పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి, ఏఐసీసీ కార్యదర్శి, అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ లతో కలిసి నామినేషన్ దాఖలు కార్యక్రమంలో పాల్గొన్నారు.



## హమ్మయ్య.. బ్రహ్మయ్య!

**– కౌన్సిలర్ బ్రహ్మం చారిని అభినందించిన మల్లు రవి**

**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**

కాంగ్రెస్ పార్టీ బలపరిచిన నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి మంగళవారం నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా నామినేషన్ దాఖలు అనంతరం బిజినపల్లిలో జరిగే భారీ బహిరంగ సభకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరయ్యారు. ఈ క్రమంలో ఉదయం నామినేషన్ కార్యక్రమానికి ముందు వనపర్తికి చెందిన 14 వ వార్డు కౌన్సిలర్ డాక్టర్ మల్లు రవికి అత్యంత ఆప్తుడు బ్రహ్మాచారి ఆయనను కలిసి ఘనంగా సన్మానించారు. బ్రహ్మం చారి రాకను చూసిన డాక్టర్ మల్లు రవి హమ్మయ్య.. బ్రహ్మయ్య అంటూ అక్కున చేర్చుకున్నాడు. తన గెలుపు కోసం వనపర్తి నియోజకవర్గంలో బాగా కష్టపడాలని బ్రహ్మయ్య చారికి డాక్టర్ మల్లు రవి సూచించారు.

